అంతా రామమయం..


పాలమూర్ : ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

జడ్చర్లటౌన్ : నేతాజీచౌరస్తాలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

పాలమూరు, జనవరి 22 : అయోధ్యలో నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం, బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంతోపాటు మండలంలోని వివిధ ఆలయాల్లో సోమవారం ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎదిర ఆంజనేయస్వామి, టీచర్స్ కాలనీ రామాలయం, హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆంజనేయస్వామి, టీడీగుట్ట వేంకటేశ్వరస్వామి, వాసవీ కన్యకా పరమేశ్వరి, హనుమాన్‌పూర పవనపుత్ర ఆంజనేయస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, అప్పన్నపల్లిలోని సంజీవకొండల ఆంజనేయస్వామి, గణేశ్‌నగర్‌లోని ఆంజనేయస్వామి, వేపూరిగేరిలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు.

గ్రామాల్లో శోభాయాత్ర

హన్వాడ, జనవరి 22 : మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆంజనేయ, శ్రీరామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. హన్వాడ, దొర్తిదండా గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మహ్మదాబాద్, జనవరి 22 : మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయంలో ప్రత్యేక స్క్రీన్‌పై అయోధ్యలో జరుగుతున్న ఉత్సవాలను భక్తులు తిలకించారు.

మూసాపేటలో..

మూసాపేట, జనవరి 22 : అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ పూజా మహోత్సవాన్ని పురస్కరించుకొని మూసాపేటతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొన్నది. సోమవారం ఉదయం విగ్రహాలతో శోభాయాత్రగా ఆలయాలకు చేరుకున్నారు. ఉత్సవ విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. జానంపేటలో హిందూవులతోపాటు ముస్లింలు కలిసి విగ్రహాల ఊరేగింపులో పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

కందూరు ఆలయంలో..

మూసాపేట(అడ్డాకుల), జనవరి 22 : దక్షిణ కాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరకద్రలోని సత్యసాయి ట్రేడర్స్ కు చెందిన రాములుగౌడ్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కరసేవకులను సన్మానించారు.

రాములోరికి పూజలు

దేవరకద్ర, జనవరి 22 : మండల కేంద్రంలోపాటు అన్ని గ్రామాల్లో కాషాయం తోరణాలు వెలిశాయి. గ్రామ పురవీధుల్లో సందడి నెలకొనగా.. రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తర్వాత ఆలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామికి పల్లకీ సేవ, శోశాయాత్ర నిర్వహించారు.

బైక్ ర్యాలీ

బాలానగర్, జనవరి 22 : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని అంజన్న ఆలయాల్లో ప్రత్యేక ప్రజలు జరిపారు. గణపతి హోమం, హనుమాన్ చాలీసా పారాయణం, ఆంజనేయుడు, శ్రీరాముడిని కొలుస్తూ భక్తి గీతాలు ఆలపించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించగా.. అనంతరం శ్రీరాముడి చిత్రపటంతో బైక్ ర్యాలీ చేపట్టారు. బాలానగర్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో దత్తాత్రేయ్య, శంకర్‌నాయక్, తిరుపతి పాల్గొన్నారు.

రామనామంతో తన్మయత్వం

రాజాపూర్, జనవరి 22 : మండలంలోని ప్రతి పల్లె రామనామంతో పులకించిపోయింది. రాజాపూర్, తిర్మలాపూర్, చొక్కంపేట, దోండ్లపల్లి, రంగారెడ్డిగూడ, ఈర్గాన్‌పల్లి, రాయపల్లి, కుచ్చర్‌కల్, చెన్నవెల్లితోపాటు పలు గ్రామాల్లో శ్రీరామ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవమూర్తులను భజనకీర్తనలు ఆలపిస్తూ కోలాటాల ఆడుతూ విధుల్లో ఉరేగించారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, జనవరి 22 : భూత్పూర్ పట్టణంలోని ఆంజనేయస్వామి, రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, సూర్యకళ, రామకృష్ణ, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, శోభారత్నం, ఆలయ కమిటీ సభ్యులు, మాతృమండలి సభ్యులు, భజన బృందాలు పాల్గొన్నారు.

రమ్యమైనది.. రామనామం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 22 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో సీతారాములకు భక్తులు పూజలు చేశారు. కౌకుంట్లలో చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో చిన్నారులు రామాయణ నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం గ్రామస్తులు భజనలు చేస్తూ రాములవారి శోభాయాత్ర నిర్వహించారు. కౌకుంట్ల మండలం పేరూర్‌లో ఆలయ ధర్మకర్తలు బీ. ప్రకాశ్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సీతారాముల ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ చామన్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్మోగిన రామ నామం

ఊట్కూర్, జనవరి 22 : మండలంలోని అన్ని గ్రామాల్లో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నిడుగుర్తిలో భారీ కట్‌అవుట్‌తో శోభాయాత్ర నిర్వహించారు. ఎల్బీనగర్ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. ఎర్రగట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు సీతారాముల వేషధారణతో ఆకట్టుకున్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జనవరి 22 : నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, చెన్నారెడ్డిపల్లి, కిషన్‌గూడ, కొండాపూర్, శ్యామగడ్డతండా, కారూర్, లోకిరేవు, కేశవరావుపల్లి తదితర గ్రామాల్లో శ్రీరాముడి చిత్రపటంతో శోభాయాత్రలు నిర్వహించారు. యువకులు, భక్తులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు గోపాల్‌గౌడ్, జయమ్మ, యాదయ్యయాదవ్, నిర్మలమ్మ, బొజ్జమ్మ, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నారాయణపేటరూరల్/టౌన్, జనవరి 22 : మండలంలోని జాజాపూర్, అప్పిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, సింగారం, భైరంకొండ, జిలాల్‌పూర్ తోపాటు తదితర గ్రామాల్లోని వివిధ ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పలు పాఠశాలల్లో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయాల్లో భక్తుల కోసం అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేశారు. నారాయణపేట పట్టణంలోని సరస్వతీ శిశుమందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు సీతారాముడు, లక్ష్మణుడు, దశరథ మహారాజు, వాల్మీకి, భరతుడు, వానరసేన తదితరుల వేషధారణలతో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు.

మక్తల్‌లో..

మక్తల్ అర్బన్/టౌన్, జనవరి 22 : అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం మక్తల్‌లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మక్తల్ మండలం ఉప్పరపల్లి , లింగంపల్లి, మద్వార్, జల్లేర్, అనుకొండ, సామాన్‌పల్లి, గుడిగండ్ల, సంగంబండ, కర్ని తదితర గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రజలు శ్రీరాముడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన పల్లెలు

మరికల్, జనవరి 22 : మండలంలోని చిత్తనూర్‌లో ఎర్రగుట్టపై సీతారాముల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామాల్లో శోభాయాత్ర చేపట్టారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, జనవరి 22 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో ప్రత్యేక భజనలు, సంకీర్తనలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. విద్యార్థులు సీతారాముల వేషధారణలో శోభాయాత్ర నిర్వహించారు.

మద్దూరు, కొత్తపల్లిలో..

మద్దూర్(కొత్తపల్లి)/ధన్వాడ, జనవరి 22 : మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో సోమవారం ప్రజలు ఆలయాల్లో పూజలు చేశారు. మద్దూరులో భాష్యం స్కూల్ విద్యార్థులు సీతారాముల వేషధారణతో శోభాయాత్ర నిర్వహించారు.

- జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- వైభవంగా సీతారాముల కల్యాణం
- హాజరైన ఎమ్మెల్యే యెన్నం
- గ్రామాల్లో పండుగ వాతావరణం

యాత్ర నిర్వహించారు. ధన్వాడ మండలం మందిపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతారాముల విగ్రహాలతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలకు మక్తల్, నారాయణపేట మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎస్ రాజేందర్‌రెడ్డితోపాలు పలువురు నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జనవరి 22 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వివిధ ఆలయాల్లో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

జడ్చర్లలో మార్మోగిన శ్రీరామ నామం

జడ్చర్ల/టౌన్/మిడ్జిల్, జనవరి 22 : అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జడ్చర్లలోని దేవీ థియేటర్‌లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని లైవ్ టెలికా స్ట్ చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని నేతాజీచౌక్‌లో గణపతి సిండికేట్ ఆధ్వర్యంలో శ్రీరాముని చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా బూరెడ్డిపల్లిలో హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. జడ్చర్లలోని సకలదేవతల ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా జడ్చర్ల ప్రజలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మిడ్జిల్ మండల కేంద్రంతోపాటు వేముల, బోయినపల్లి, కొత్తూర్, వల్లభరావుపల్లి, దోనూర్, చిల్వేర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లోని పలు ఆలయాల్లో ప్రజలు రాముడికి ప్రత్యేక పూజలు చేశారు.

పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం

పేట హనుమాన్ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పూజలు

జడ్చర్లలోని సకలదేవతల ఆలయంలో భక్తులు

రాజాపూర్ : తిర్మలాపూర్‌లో

శ్రీరాముడు అందరికీ ఆదర్శనీయుడు

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్


సీతారాములకు పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, జనవరి 22 : శ్రీరామచంద్రుడు మనందరికీ ఆదర్శనీయుడని, ఆయన నుంచి విలువలు, క్రమశిక్షణను నేర్చుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతగంజిలో సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం, కల్యాణోత్సవ వేడుకలలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని మొనప్పగుట్ట, పాన్‌చౌరస్తా, టీడీ గుట్ట, గౌలి వీధి, కాశికాపూడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాముడి పూజా కార్యక్రమంలోనూ ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్యతోపాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పీఎంఎఫ్‌ఎంఈతో ఆర్థిక ప్రగతి సాధించాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి


రోటీ మేకింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఊట్కూర్, జనవరి 22: ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్‌ఎంఈ) పథకాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో అన్నపూర్ణ మహిళా సంఘం ఆధ్వర్యంలో రూ. 6,57,000 ఏర్పాటు చేసిన రోటీ మేకింగ్ కేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సమైక్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, సర్పంచ్ శాంతమ్మ, ఎంపీటీసీ హన్మమ్మ, ఐకేపీ ఏపీఎం నిర్మల, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి 22 : ఈనెల 26న నిర్వహించే రిపబ్లిక్ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకావిష్కరణ జరిగే పరేడ్ మైదానంలో స్టేజీ, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పూలతో అలంకరణ తదితర అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థులు హాజరయ్యేలా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలోఅ దనపు కలెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

రాముడి చిత్రపటంతో శోభాయాత్ర

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 22 : జిల్లా కేంద్రంలోని మోనప్పగుట్ట అష్టలక్ష్మి మహిళా కమ్యూనిటీ భవనంలో అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని మహిళలు విష్ణు సహస్రనామాలు చదువుతూ భజనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు శ్రీరాముడి చిత్రపటంతో కమ్యూనిటీ భవనం నుంచి క్లాక్‌టవర్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. కమ్యూనిటీ భవనంలో ప్రొజెక్టర్ ద్వారా అయోధ్యలో రామయ్య ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలను స్థానికులు తిలకించారు. అన్నదాన కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి సువర్ణ, అధ్యక్షురాలు కమలమ్మ, సుగుణ, విశాల, విమల, లావణ్య, శృతి,తి రుపతయ్యగౌడ్,రమే శ్,శం కర్‌గౌడ్, హన్మంతు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన

వాల్మీకి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎస్‌ఆర్‌రెడ్డి

నారాయణపేటరూరల్, జనవరి 22 : మండలంలోని భైరంకొండ గ్రామంలో సోమవారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు.

అధ్యాపకుడికి డాక్టరేట్

పాలమూరు, జనవరి 22 : గద్వాలకు చెందిన డిల్లికల్ వెంకటేశ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తూ సింథసిస్ క్యారక్టరైజేషన్ ఫొటో కాటలైటిక్ అండ్ ఫోరోమెట్రిక్ సెన్సింగ్ స్ట డీస్ ఆఫ్ జీ-సీ3ఎన్4 సపోర్టెడ్ మెటల్ ఆ క్సైడ్ నానో పార్టికల్స్ అనే అంశంపై పీహెచ్ డీ పూర్తి చేసి సోమవారం వైవ ప్రజంటేషన్ ఇచ్చారు. దీంతో పీయూ రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, ఎగ్జామినర్ విజయలక్ష్మి ఆయనకు డాక్టరేట్ ప్రకటించారు. అనంతరం పీ యూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ డాక్టరేట్‌పట్టా నువెం కటేశ్‌కు అందజేశారు.

తల్లీకూతురు అదృశ్యం : కేసు నమోదు

మహ్మదాబాద్, జనవరి 22 : మండలంలోని వెన్నాచేడ్ గ్రామంలో తలీకూతురు అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెన్నాచేడ్ గ్రామానికి చెందిన కేశమోని లక్ష్మి తన ఐదు నెలల కూతురు ఈ నెల 18వ తేదీ నుంచి కన్పించడం లేదు. భర్త కేశమోని చెన్నయ్య అదే రోజు మేకలను మేపడానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి భార్య కూతురు కన్పించ పోవడంతో చుట్టు పక్కల గ్రామాల్లో తమ బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదు. మహ్మదాబాద్ పీఎస్‌లో ఫిర్యాదుచే యడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కోస్గిలో ఉద్రిక్తత

కోస్గి, జనవరి 22 : కోస్గి పట్టణంలో హిందూ ముస్లింల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకున్నది. సోమవారం అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తెలుగు వీధి నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో చిన్న మసీదు వద్ద డీజేతో వెళ్తుండగా అందులో ఉండే కలర్ పేపర్లు మసీదులో పడ్డాయని ముస్లింలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ సత్యనారాయణ కోస్గికి చేరుకొని ముస్లింలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని సర్దిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. పట్టణంలోనిమ సీదుపరి సరాల్లో పోలీసు బలగాలు మోహరించాయి.

ఎల్‌వోసీ అందజేత

భూత్పూర్, జనవరి 22 : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన మహమూద్‌కు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి రూ.2లక్షల ఎల్‌వోసీని అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులను ఆదుకోవడానికి ఎల్‌వోసీ, సీఎం రిలీఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. నీమ్స్ ఆసుపత్రికి ఎల్‌వోసీని ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, నాయకులు నరేందర్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సునీత

మహబూబ్‌నగర్, జనవరి 22 : బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన జమాల్‌పూర్ సునీత నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు. సునీత నియామకంపై జిల్లా నేత బాలరాజుతోపాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నేడు గో-గేమ్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 22 : రాష్ట్రస్థాయి గో-గేమ్ టోర్నీలో పాల్గొనే సీనియర్ జట్ల ఎంపికలను మంగళవారం జిల్లా కేంద్రంలోని కేశవరెడ్డి స్కూల్‌లో నిర్వహించనున్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 10 గంటల వరకు కేశవరెడ్డి పాఠశాలలో రిపోర్టు చేయాలని గో-గేమ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నసీరుల్లా హైదర్, గులాం అఫ్రోజ్ తెలిపారు. వివరాలకు 8978 964575 ను సంప్రదించాలన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

మహ్మదాబాద్, జనవరి 22 : కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరి 16 న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి కోరారు. సోమవారం మండలకేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్‌తోపాటు వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 22 : హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సోమవారం జరిగిన ఖేలో ఇండియా మహిళా కిక్‌బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. వర్ధిని యామిని, కావ్య, సాయిసృజన, సౌమ్య, సారిక, శ్వేత, వీణ, మన్యస్విత, వీణ పతకాలు సాధించారు. వీరిని మాస్టర్ రవికుమార్ అభినందించారు.

విజ్ఞాన మేళాకు విద్యార్థులు

పాలమూరు, జనవరి 22 : ఈ నెల 20వ తేదీన ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన విజ్ఞానమేళాలో మౌంట్ బేసిల్ విద్యార్థులు డీ సాయిచంద్రశేఖర్ (8వ తరగతి), బీ శ్రీవాత్సవ్ (8వ తరగతి)తోపాటు ఆర్ఎస్‌బీవీపీ సెమినార్‌కు అక్షర (9వ తరగతి) పాల్గొని రాష్ట్ర స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు.

మిల్లులు తనిఖీ

నారాయణపేట, జనవరి 22 : మండలంలోని కొల్లంపల్లిలోని శ్రీచక్ర రైస్‌మిల్, ధన్వాడ మండలం కొండాపూర్‌లోని శ్రీకృష్ణ రైస్ మిల్లులను సోమవారం అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులలో ఉన్న నిల్వలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైస్ మిల్లు వారు ప్రభుత్వానికి అందజేయాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని ఈనెల ఆఖరులోపు అందించాలన్నారు.

భూములు ఆక్రమిస్తే కేసులు

కోస్గి, జనవరి 22 : ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. మండలంలోని ముశ్రీఫాలో సర్వే నెంబర్ 184లోని ప్రభుత్వ భూమిని కేశవ్, రామకృష్ణ దాదాపు రెండు ఎకరాల శిఖం భూమిని ఆక్రమించుకొని జేసీబీతో చదును చేశారు. అందులో కొంత పంట వేసినట్లు గుర్తించిన తాసీల్దార్ విచారణ నిర్వహించి ఆ భూమిని స్వాధీనం చేసుకొని కేశవ్, రామకృష్ణతోపాటు జేసీపీ ఓనర్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కోస్గిలో ఇంజినీరింగ్ కళాశాల

కోస్గి, జనవరి 22 : కొడంగల్ నియోజకర్గంలోని కోస్గి పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2024-2025 సంత్సరం నుంచి ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

కమిటీ ఎన్నిక

నవాబ్‌పేట, జనవరి 22 : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించ తలపెట్టిన సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ మండలాధ్యక్షుడు మెట్టుగడ్డతండా లింబ్యానాయక్ కోరారు. మండల కేంద్రంలోని బంజారా భవన్‌లో సోమవారం సన్నాహక సమావేశంలో లింబ్యానాయక్‌ను గిరిజనులు ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చందర్‌నాయక్, నాయకులు శంకర్‌నాయక్, రాములునాయక్, రాజునాయక్, నర్సింహానాయక్, లింబ్యానాయక్, మాన్యానాయక్, అంబదాస్‌నాయక్, తుల్సీరాంనాయక్, హరినాయక్, శ్రీనునాయక్, నీల్యానాయక్, గోవిందునాయక్ పాల్గొన్నారు.

కేసు నమోదు

మాగనూర్, జనవరి 22 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక(17) మిస్సింగ్ అయిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. స్థానిక ఎస్సై మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఆదివారం మధ్యాహ్నం ఒకటి గంట ప్రాంతంలో పొలం వద్దకు వెళ్లివస్తా అని ఇంట్లో చెప్పి సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. దీంత